# నేనూ సావిత్రిని ★

రచన :
శ్రీరామ్ భాస్కర్

రాఘవరెడ్డి ఆ ఊరిలో పలుకుబడిగల భూస్వామి.

శాంతం, కరుణ, జాలి అతని పుట్టుకతో వచ్చిన సుగుణాలు. ఎప్పుడూ వాణిజ్య పంటలు పండించడం వల్ల ఆర్థికంగా బలిసిన మనిషి. ఆయన భార్యకు పిల్లలు చాలా కాలంవరకు కలగలేదు. రాఘవరెడ్డిగారి భార్య మొక్కని గుడిలేదు. పుట్టలకు, చెట్లకు పూజలు చేసింది. చెప్పిన తాయత్తులన్నీ కట్టుకొన్నది. దానధర్మాలెన్నో చేసింది. ఫలితంగా చివరికి ఒక ఆడపిల్లను ప్రసవించి పురుట్లోనే కన్ను మూసింది. ఆ దిగులుతో రెడ్డిగారి ఆరోగ్యం దెబ్బతిన్నది. చుట్టుప్రక్కల స్నేహితులైతేనేమి, బంధువులయితేనేమి వారి సలహావల్ల ధైర్యంతో ఆరోగ్యం పుంజుకొని; ఆ బిడ్డకు తల్లి, తండ్రి, ఆయా అన్నీ తనే అయి పెంచాడు. పేరు సావిత్రి. బాగా చదివించాలనుకొన్నాడు. బిడ్డకోరిక ప్రకారం పట్టణములో చదువుతానంటే, తానుకూడ మకాం పట్టణముకు మార్చుకొని చదివించాడు. ఎట్టకేలకు పోస్టు గ్రాజుయేటు చదివించాడు.

ఒకరోజు దినపత్రిక పట్టుకొని 'నాన్న...నాన్న నేను ఫస్టుక్లాసులో పాసయ్యాను' అంది సావిత్రి.

సంతోషంతో 'నీవు తప్పనిసరి పాసవుతావని నాకు ముందే తెల్సమ్మా.'

'ఇక రీసెర్చి చేస్తాను.'

ఒక రకమైన బాధతో 'ఇప్పటివరకు చదివింది చాలు తల్లి. ఒక్కగా నొక్క బిడ్డవు. ఇక చదువు చాలించు తల్లి. ఇన్ని రోజులు నాకు బాధ అనిపించినా నీ కోర్కెను కాదనలేకపోయాను,

'ఇప్పుడు ఏమయింది నాన్నా?' అని ఆదుర్దాతో ప్రశ్నించింది.

'అదికాదమ్మా! ఆడబిడ్డ తండ్రిగా నన్ను అర్థం చేసుకో! నీ వయస్సు వారందరి పెళ్ళిళ్ళు అయిపోయ్యాయి. నా ఆరోగ్యం రోజు రోజుకు కష్టంగా వుంది. నా వయస్సు ఏడుపదులు దాటబోతుంది. అమ్మా! సావిత్రి నీకు మూడు ముళ్ళు వేసిన తరువాత నేను ఏమయినా పర్వాలేదమ్మా.'

'నాన్నా మీరు ఇంకా చాలా రోజులు బ్రతుకుతారు. ఆ బెంగ ఏ మాత్రం నాకు లేదు. రీసెర్చి చేయాలని వుంది నాన్నా' అంది గారాభంగా.

'అమ్మా సావిత్రి ఇన్ని రోజులు నీ మాట కాదనలేదు. నీవు ఏమి చిన్నదానవు కాదు. ఇప్పటికి చదివిన చదువు చాలు. ఇప్పటికి మీ అమ్మే వుంటే, ఎప్పుడో నీకు పెళ్ళి చేసేది.'

మౌనంగా సావిత్రి తల పైకెత్తి రాఘవరెడ్డి ముఖంలోకి చూసి తలదించుకుంది.

'తల్లీ ఇప్పటికే మనగురించి గ్రామములో చెవులు కొరుక్కుంటున్నారు.'

'ఒకరితో మనకెందుకు నాన్నా. మనం వారిగురించి బ్రతుకుతున్నామా? ఎవరో ఏమో అనుకుంటున్నారని, మన పంథా మార్చుకుంటామా?'

లేదు తల్లీ! నా కడుపులో బాధ నీకు అర్థంకాదు. నీకు మూడుముళ్లు వేస్తేనే నాకు సంతోషం. మీ అమ్మ ఆత్మకు శాంతి కలుగుతుంది.

నాన్నా నేను పెళ్ళిచేసుకోను, అని మీతో ఎన్నడూ అనలేదు. కాని రీసెర్చి చేసిన తరువాత చేసుకుంటాను, అని మాత్రమే అన్నాను. మీకు అంత బాధగావుంటే, ఇప్పుడే పెళ్ళిచేసుకుంటాను, అని నిర్లిప్తగా చెప్పింది.

నాకు తెలుసు తల్లీ! నా మాట కాదనవని. నీకు ఇష్టమైన వరున్ని చూసి, నీవు ఒప్పుకున్న తరువాతనే ముహుర్తం పెట్టిస్తాను. ఈ రోజు నాకు చాలా సంతోషంగా వుంది.



సావిత్రి ఈమారు చిరునగవుతో తండ్రిని చూసింది.

అమ్మా ఎల్లుండి పాలెంనుండి పెళ్ళి చూపులకు వస్తామని రాశారు. మన పాలేరు వీరన్న, రంగమ్మత్త వద్దకు పంపించి, అత్తను, బావను నేను రమ్మన్నానని చెప్పి పంపించు. నేను పేటకు వెళ్ళి సాయంకాలానికి వస్తాను.

* * *

తెల్లవారిజాము పొద్దు ఎక్కింది. రాఘవరెడ్డి లోపల కూర్చున్నాడు. సావిత్రి పేపరు చూస్తూ ఇంటి వసారాలో కూర్చుంది. రంగమ్మ, మోహన్ గంటల బండిలో వచ్చారు.

నాన్నా! అత్తమ్మ, మోహన్ బావా వస్తున్నారు.

ఏం రంగమ్మత్తా బాగున్నావా అని పలకరించి మోహన్ వైపు చూసి చిరునవ్వు నవ్వింది.

ఆ...బాగున్నానే పిల్లా! చూసి చాలా రోజులైంది. అచ్చం మీ అమ్మలా బంగారం ముద్దలా తయారయ్యావే! అదృష్టం లేదుకాని, లేకపోతే, మా మోహన్ నీ తోటే చదువుతుంటే, మా ఇంట్లో అడుగుపెట్టేదానివి. నా కర్మ...రాఘవ కనిపించరేడి!

లోపలున్నారత్తయ్యా!

రాఘవా...ఒరే...రాఘవా!

ఆ...ఆ... ఎప్పుడొచ్చావక్కా... బాగున్నావా?

ఏం బాగుందిరా తమ్ముడూ...మీ బావ పోయిన నుంచి ఇంత తీరిక లేకుండ అయ్యింది. వాడి చదువు అట్లా పాడయ్యింది. మోహన్, మామయ్య పిలుస్తున్నాడురా?

ఏరా మోహన్ బాగున్నావా! చాలా ఎత్తు పెరిగావు. వస్తాదులాగా తయారయ్యావు. వీడి పెళ్ళి ఎప్పుడు చేస్తున్నావే అక్కా!

పెళ్ళి ఘడియలు రావాలి కాని ఆగుతుందా? తమ్ముడూ అయినా నీకు తెలియకుండా అవుతుందా?

మోహన్ ఇటురా! పంట లెట్లున్నాయి. పాలేర్లు బాగా పనులు చేస్తున్నారా?

ఆ...అంతగా చెప్పుకోదగ్గ పంటలు ఈసారి పండ లేదు మామయ్యా. ఇక పాలేర్ల సంగతి, అంటె వాళ్ళు నాన్నగారినుండి అట్లనే ఉన్నారు.

అక్కా! వాళ్ళు వచ్చే టైమయింది. నీవు లోపల కెళ్ళి పనులు చేయించు. మోహన్ కాస్తా నీవు ఆ కుర్చీలు జంకాణాలు పాలేర్లతో వేయించి, వాకిట్లో ఊడిపించు. మంచినీళ్ళు తెప్పించి ఆ జగ్గులో పోసి ఆ టేబుల్ మీద పెట్టించు.


# BHARATH TEXTILES

MANUFACTURERS OF:

ART SILK CARPETS, COTTON CARPETS & FAST COLOUR BEDSHEETS,

63, Palani Andavar Koil Street,

BHAVANI - 638 301.

మా ఫ్యాక్టరీలో తయారైన జంకాణాలు మరియు బెడ్ షీట్లు చాలా ప్రసిద్ధమైనది.

వాడిన ప్రతివారూ పదే పదే ఆర్డరిస్తున్నారు.

మా ప్రతినిధిగా వుండేవాళ్ళు మంచి లాభము పొందుతున్నారు

ఏజెంట్లు లేని ఊళ్ళలో ఏజెంట్లు కావలెను.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.

SNH

మీ కోరకు...
మేము
తయారీస్తున్నాము.

శ్రీ నిత్యా బనియన్లు

♦ బనియన్లు - జెట్టీలు.
♦ ఫాన్సీ కలర్ రకాలు.

: వివరములకు :

Sri Nithya Hosieries
11-C, Ramaiah Colony.
TIRUPUR - 638 602.

రాఘవరెడ్డి దిగులుతో పడకకుర్చీలో వుండి ఆలోచిస్తున్నాడు. అంతలో సావిత్రి అక్కడికి వచ్చి—

నాన్నా ముఖం చిన్నపోయింది. దిగులుతో ఏదో ఆలోచిస్తున్నావు అని పలకరించింది.

ఏమిలేదమ్మా వరుడు నచ్చాడా తల్లీ!

ఆ...కట్నం విషయంలో ఏమన్నారు నాన్నా. వారు చూడబోతే డాబు దర్పం కనబడుతుంది.

అవునమ్మా వారు ఆస్తిపాస్తులు కలవారు. హైద్రాబాదులో ఏదో ఫ్యాక్టరీలో అల్లుడుగారు చీఫ్ ఇంజనీరట. నెలకు నాలుగు వేలకు పైగా జీతమట. ఇల్లు, కారు, మందులు ఫ్రీగా ఇస్తారట. మంచి సంబంధం పోగొట్టుకోవడం బాగనిపించడంలేదు. పైగా అల్లుడిగారి తండ్రి అక్కడ సమితి ప్రసిడెంటు.

అదంతా వుండనీ నాన్నా, ఇంతకు వాళ్ళేమి అడిగారు.


రెండు లక్షలు నెట్ క్యాష్, ఒక చెవర్ లెట్ కారు, ఒక టి. వి. సెట్ ఇవికాక అన్ని లాంచనాలతో హైద్రాబాదులో ఒక బిల్డింగు కొనివ్వమన్నారు.

నాన్నా...అంటే మనం అల్లుడిని కొనేస్తున్నామా! అని గలగలా నవ్వింది ఆదోలాగ.

బిడ్డ నవ్వును చూసి కించిత్ చిరాకు పడినట్లు చూసి హైద్రాబాదులో వున్న మన బిల్డింగ్ ఇస్తానన్నాను. కారు, టి. వి. సెట్ అన్ని లాంచనాలు జరిపించి ఒక లక్ష క్యాష్ ఇస్తానన్నాను. కాని వారు ఒప్పుకోలేదు. ఆ విధంగా కాదు. ఆలోచించుకొమ్మన్నారు.

మరి నువ్వేమన్నావు నాన్న! అయినా అంత కట్నం భరించగలమా?

★



అపర్ణా కంబైన్స్ వారి "ఆశాదీపాలు" చిత్రంలో శుభ - మాస్టర్ హరి, సత్యేంద్రకుమార్

★



తిరుపతి ఇంటర్ నేషనల్ వారి
"ప్రేమ సింహాసనం" చిత్రంలో రతి.

ఏం? చేస్తాం తల్లీ! రేపు నా కెవరున్నారు? అంతా మీకే రాసిస్తాను. అనికూడా అన్నాను. వరుడి తండ్రి అట్లాంటిదేమి కాదు. పెళ్ళిలో మేమడిగినవన్నీ పెట్టాల్సిందే! లేదా వేరే విషయం ఆలోచించుకోవల్సి వస్తుందని లేచి నిలబడ్డాడు. ఇక గత్యంతరం లేక బాగా ఆలోచించి, సరే బావా మీరన్నట్లే ఇస్తాను. అని ఒప్పుకొన్నాను...ప్రస్తుతం అప్పో, సప్పో తెచ్చి ఈ కార్యం గట్టెక్కించాలని తీర్మానించుకున్నాను.

నాన్నా మీరు తొందరపడ్డారేమోనని నా అనుమానం. బంగారు కత్తి అని మెడకోసుకుంటే, అది బంగారుదైనా కత్తి కదా, మెడను కోయక ఊరుకుంటుందా? డబ్బులకు కక్కుర్తిపడే వారింట్లో నేను కాని, ఎవరైనా కాని, సుఖపడరు నాన్న. వారి దృష్టి డబ్బు కూడబెట్టడం మీద నే లగ్నమై వుంటుంది. మీరంటారు నా సుఖం గురించని. ఏ సుఖం నాన్న? వారి ధోరణి చూస్తుంటే, డబ్బుకు ఎంతకైనా తెగించేలా కనబడుతున్నారు. ఏది ఏమైనా, పెండ్లికుమారున్ని ఒకసారి కట్నం విషయం గురించి కదిపి చూడనా?

ఆ విధంగా అడిగితే వారు ఒప్పుకుంటారో, లేదో అది వేరే విషయం. అల్లుడు రఘుగారు వారి నాన్న మాట జవదాటేటట్లు లేరు. అది వేరేవిషయం. మొదట నన్ను నలుగురిలో చేతకానివాని కింద జమకట్టి గేలి చేస్తారు. ఇంకా పెళ్ళి ఇరువయి రోజులుంది కదా సర్దుతాను.

(సశేషం)

★

## -జూదం-

మొదటిసారి ఉబుసుపోక,
రెండోసారి సరదాకి,
మూడోసారి అలవాటు
ఆ తర్వాత వస్తువులు స్వాహా.
ఆ పిమ్మట స్థిరాస్థి ధ్వంసం,
భార్యా బిడ్డల పస్తులు,
అప్పులవాళ్ళ దాడులు,
అప్పుడు మొదలవుతుంది వైరాగ్యం
చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న రీతి

—బచ్చు వీర్రాజు.


## తెల్ల మచ్చలు

మన "శ్విత్రా మోచన్" అనే ఆయుర్వేద మందు తెల్ల మచ్చలను మరిపించి మీ చర్మ రంగులో మార్చును. ఒక చిన్న సేంపల్ బాటలు ఉచితముగా పంపబడును వెంటనే వ్రాయండి.

KALYAN AYURVED BHAWAN (K)
(P.O.) Lal Bigha (Gaya)